ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం ★★ TELEPHONE: 4343

సన్ బ్రాండ్

పూర్తి సస్యరక్షణకు సన్ బ్రాండ్ క్రిమి సంహారక మందులను ఉపయోగించండి. దొరుకు చోట్లు : మా డిపోలు అనులాపురం, భీమవరం, కోరుకొండ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి మరియు మాచెర్లలో కలవు మరియు వర్కాడు జిల్లాలలో అన్ని చోట్ల దొరుకును.

తయారు చేయువారు :
భానోదయ ఎంటర్ ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్
గాంధీనగరం, విజయవాడ-3. ఫోను: 4083

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

కొత్త పిటీలు
మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు-1 & విజయవాడ-3

సంపుటి 10 :: సంచిక 170 | విజయవాడ, డిసెంబర్ 23, 1969 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

భారతదేశంలో దౌర్జన్యకాండపట్ల శ్రీ గఫార్‌ఖాన్ ఆవేదన

ఈ పరిస్థితిని ప్రజలే చక్కదిద్దాలని విజయవాడ బహిరంగ సభలో బాద్‌షాఖాన్ ఉద్బోధ

పౌరుల తరఫున సరిహద్దుగాంధికి లక్ష రూపాయల బహుకరణ

విజయవాడ, డిసెంబరు 22 —

భారతదేశంలో నేడు ఎక్కడచూచినా దౌర్జన్యకాండకనబడుతోందని, ఇది పతనావస్థను సూచిస్తుందని, వ్యక్తుల స్వార్థమే ఈ పరిస్థితికి కారణమని, ఈ పరిస్థితిని చక్కదిద్దాలని సరిహద్దుగాంధి శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ హెచ్చరించారు

దక్షిణాది సందర్శన సందర్భంలో నే డిక్కడకు వచ్చిన ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కు ఘన స్వాగతం లభించింది.

శ్రీ గఫార్ ఖాన్ విడిది నమయానికి బహిరంగ సభ జరిగేచోటికి చేరుకొని సభకు హాజరైన వేలాదిమంది ప్రజలు దీర్ఘ హర్షధ్వానాలతో, "గఫార్ ఖాన్ జిందాబాద్" అని నినాదాలతో స్వాగతం పలికారు

సభకు 30 వేలమంది ప్రజలు వచ్చారు

శ్రీ గఫార్ ఖాన్, ఎంతో ప్రేమతో తనకు స్వాగతం పలుకుతున్న భారత ప్రజలకు విజయవాడ పౌరులకు కృతజ్ఞత తెలుపుతూ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

భారత ప్రజలపైన ప్రేమ, గాంధీజీ స్మృతి తనను భారతదేశ పర్యటనకు పురికొల్పాయని చెప్పారు

గాంధీజీ శతజయంత్యుత్సవాల సందర్భంగా భారత పర్యటనకు వచ్చిన తాను, యిక్కడి ప్రజలను కలుసుకొని, వారి కష్టసుఖాలు తెలుసుకోవాలని కుతూహలపడ్డానని అన్నారు

"మహాత్మాగాంధికి ఈ దేశంలో తైలవంటున్నారు. విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నారు. ఆయన పుస్తకాలు అచ్చువేస్తున్నారు. ఆయనపై పుస్తకాలు రాస్తున్నారు. అయినా ప్రజలు గాంధీజీని మరచిపోయారు. అది విచిత్రం. విషాదకరం" అని శ్రీ గఫార్ ఖాన్ అన్నారు.

దేశంలో హింస

"ఒకవైపు గాంధీకి అహింసను గురించి బోధించారు. కాని, నేడు భారతదేశంలో ఎక్కడ చూసినా హింస కనబడుతోంది

"ఒకనాడు గాంధీజీ శాంతి ప్రబోధం చేశారు. కాని నేడు భారతదేశంలో స్వార్థమైనదే శాంతి.

ఒకనాడు గాంధీజీ పేద ప్రజల పరిస్థితి మెరుగుపరచాలని కలలు కన్నారు. కాని నేడు వారి పరిస్థితి మునుపటికన్నా అధ్వాన్నమైపోయింది" అని శ్రీ గఫార్ ఖాన్ అన్నారు.

'భారత దేశమంటే ఒకనాడు ప్రేమదేశమే'

భారత దేశమంటే ప్రపంచ దేశాలలో ఒకనాడు ప్రేమదేశమనా అనిపించేవని, అవి రాను రాను పడిపోయాయని శ్రీ గఫార్ ఖాన్ అన్నారు.

ఇటీవల తాను జపాన్ పర్యటించి వచ్చిన కాకా సాహెబ్‌ను దిల్లీలో కలుసుకున్నాను. భారత దేశం గురించి జపాన్ ప్రజలు ఏమి భావిస్తున్నారో తనకు చెప్పారని శ్రీ ఖాన్ వివరించారు.

దేశదేశాల పిక్షాటన

ఈ పరిస్థితికి కారణాలను శ్రీ గఫార్‌ఖాన్ ఇలా తెలిపారు :

"అంగారు వంటలు అందించగల భారతదేశం నేడు ఆహార ధాన్యాలకోసం విదేశాలపై ఆధారపడుతోంది.

దేశదేశాలు తిరిగి మనదాన్ని విక్రయిస్తున్నారు. సర్వత్రా విప్లవాగ్ని పరిస్థితిగా ఈ దేశ స్థితి మారింది. ఈ దుర్భరమైన స్థితిని అరికట్టుకోవాలి. ఈ దేశం ఎటు పోతుందో మీరు బాగా ఆలోచించుకోవాలి.

ఈ దుస్థితికి కారణం ఎక్కడుంది? స్వార్థంతో వుంటి తుచ్ఛవాటి ఆలోచనలు మనుషులలో స్వార్థం చోటుచేసుకొంటే ఏం జరుగుతుంది? మనిషి పతనమవడానికి కారణం పిడి దానికన్నా ఎక్కువ కోరితే వచ్చే పరిణామేమిటి?

"అలాటి స్వార్థం మూర్తీభవించిన వారికి సంతోషంలేదు. దేశంలోనూ, మానవులలోనూ కొనసాగుతుంటేవారివల్ల బలిఅయిపోయేది. సంఘమూ, దేశమూ, సామాన్య మానవుడూ "

నేడు భారతదేశంలో అన్ని విధాలా

(మిగతా 4 వ పేజీలో)

గన్నవరం విమానాశ్రయంలో ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కు సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఎదితర ప్రముఖులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం

నిర్మానుష్యమైన గాంధీనగర్

గాంధీనగర్, డిసెంబర్ 22 — ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలు ముగిసిన ఒక గంటలో నే గాంధీనగర్ నిర్మానుష్యమైపోయింది.

మహాసభల నిర్వాహకులు రవాణా సౌకర్యాల గురించి ఏర్పాటుచేసుకోకపోవడంతో అశేష ప్రజలు ఎటు వాంటు వెళ్ళిపోయారు.

బీహార్ అప్రోప్రియేషన్ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — 1969 బీహార్ అప్రోప్రియేషన్ బిల్లును లోకసభ నేడు ఆమోదించింది.

ప్రత్యేక తెలంగాణా పి.సి.సి. ఏర్పాటు సమస్య

ఫర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చించలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 22 —

ఢిల్లీలో గత శనివారంనాడు జరిగిన అధికార కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో, తెలంగాణాకు ప్రత్యేక పి.సి.సి. ఏర్పాటుచేయాలని కొంతమంది తెలంగాణా కాంగ్రెసు నాయకులు చేసిన విజ్ఞప్తి విషయం గురించి సమావేశంలో ఎవరూ లేవనెత్తనందున చర్చ జరగలేదు

ఈ విషయాలు నేటి ఉదయం ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

విజయవాడ బయలుదేరి వెళ్ళడానికి ముందు బేగంపేట విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

మూడవ వారం కూడ ఎన్నుకోవలసి కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘపు ఆదేశిస్తూ అహ్మదాబాద్‌లో జరుగుతున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పేరిట సమావేశం చేసిన విషయం ప్రభావం పార్టీమీద ఎక్కువ వుంటుందా అని అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

విజ్ఞప్తి విషయం సమర్థించిన విషయం పాత్రికేయులకు విదితమే తమవారు ముఖ్యమంత్రి ప్రత్యేక తెలంగాణా పి.సి.సి. ఏర్పాటును వ్యతిరేకిస్తూ తెలంగాణా కాంగ్రెస్ పి.సి.సి. సభ్యులతో మెజారిటీ సభ్యులు సంతకాలు చేశారంటే శ్రీ సుబ్రహ్మణ్యానికి పంపించినట్లు తెలుస్తున్నది. బహుశా, "మెజారిటీ" విజ్ఞప్తి పనుపరంది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ కార్యక్రమం వరిలించి వుండవచ్చని తెలుస్తున్నది.

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రకటన

అదుగుబాటు తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ, శ్రీ కాకాని వెంకటరత్నం స్థానంలో మాకు అధ్యక్షుని ఎన్నుకోవడం కోసంకిసెంబరు 24వ తేదీన జరిగే పి.సి.సి. సమావేశాన్ని బహిష్కరించాలని తాము లాగక చేసిన విజ్ఞప్తులలో మార్పు లేదని, తెలంగాణా ప్రాంతానికి చెందిన సుమారు 60 మంది సభ్యులు ఆ సమావేశానికి హాజరుకావని అయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన దాదాపు అంతేమంది సభ్యులు పి.సి.సి. సమావేశానికి హాజరుకావడంలేదు. వారి ప్రతిపక్ష కాంగ్రెసులో చేరారు. దీని పరిణామం సమావేశం వాయిదాపడ్డం అనుగుణంగా జరుగుతుందని, మాకు అంతే శ్రీ వి. వి. గుండూరావు అధ్యక్షులుగా ఎకగ్రీవంగా ఎన్నిక కావచ్చునని భావిస్తున్నారు.

ఆంధ్ర, తెలంగాణాలకు అడ్‌హాక్ కమిటీలు

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ జె. రామేశ్వరరావు కన్వీనర్లుగా శ్రీ నిజలింగప్ప నియామకం

గాంధీనగర్, డిసెంబరు 22 —

ఆంధ్ర ప్రతిపక్ష కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీకి ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో వృద్ధులయిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కన్వీనర్‌గా నియమితులయ్యారు.

ఆంధ్ర, తెలంగాణాలకు వేరువేరు అడ్‌హాక్ కమిటీలను నేడు ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు

తెలంగాణాలో వున్న ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా తెలంగాణాకు వేరే కమిటీని నియమించాలని విన్నయించినట్లు అయన ప్రకటించారు.

తెలంగాణా అడ్‌హాక్ కమిటీకి పాత్ర మెంబరు సభ్యులు శ్రీ జె. రామేశ్వరరావును కన్వీనర్‌గా నియమించారు

ఆంధ్ర అడ్‌హాక్ కమిటీ సభ్యులు : శ్రీయుతులు ఎం. వి. సుబ్బరాజు, విదం బసిరెడ్డి, ప్రగడ కోటయ్య, డాక్టర్ టి. వి. ఎస్. దేవనాథరావు జి. సి. కొండయ్య.

తెలంగాణా అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా శ్రీ కె. సి. ఆర్. గుప్త, శ్రీ గోగి వెని సత్యనారాయణరావు.

కాంగ్రెస్ చెకిసిడర్ పాత్ర మాజీ నాయకులు ఎన్నుకోవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ చెబిసేదు పాత్రని ఇంతకుపూర్వం శ్రీ నిజలింగప్ప కోరారు.

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నేడే హైదరాబాద్ రాక

హైదరాబాద్, డిసెంబర్ 22 — ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ రాష్ట్రం రోజులపాటు పర్యటించడానికి రేపు ఇక్కడకు వస్తున్నారు.

రేపు సాయంత్రం 3.30 గంటలకు బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం ఇవ్వడం జరుగుతుంది.

బేగంపేట విమానాశ్రయంలో సరిహద్దు గాంధికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయి దేశాయి, స్వామినాథానందతీర్థ స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ గఫార్‌ఖాన్‌తోపాటు విజయవాడ మంటి ఇక్కడకు వస్తారు.

బేగంపేట్ విమానాశ్రయంనుంచి బాచుపల్లి ఉరేగింపుగా బొమ్మనపల్లి, ప్లాజా సినిమా, రాష్ట్రపతి రోడ్డు కర్నూలా మైదాన్, బ్యాంకుబండ్, సికింద్రాబాద్, లక్డికాపూల్, బేగంబజార్ మీదుగా రాజ్‌భవన్ వెళతారు.

బాదాఖాన్‌కు స్వాగతం చెప్పడానికి అనంతరంగా విమానాశ్రయానికి రావలసిందిగా పట్టణమంతా జనసమూహాలకు విజ్ఞప్తి చేశారు.

రేపు సాయంత్రం 5.30 గంటలకు నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో ముగిసిన కార్యక్రమం తరువాత అయనకు పౌరసన్మానం జరుగుతుంది. తదుపరి అయన గాంధీ భవన్‌వద్ద జాతీయ పతాకావిష్కరణ గోష్ఠిలో ప్రసంగించి, తిరిగి రాజభవన్‌కు చేరుకుంటారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం

మద్రాసు, డిసెంబరు 22 — కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీనుంచి నేడు ఇక్కడకు వచ్చారు.

ఉత్సాహపూరిత దృశ్యాల మధ్య ప్రతిపక్ష కాంగ్రెస్ సభల సమాప్తి

ప్రజాస్వామ్యం పరిరక్షణకు కృషిచేయాలని శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

గాంధీనగర్, డిసెంబర్ 22 —

ప్రతిపక్ష కాంగ్రెసు మూడు రోజుల మహాసభ నేటి మధ్యాహ్నం ఇక్కడ ముగిసింది. మహాసభపట్ల ప్రజలు చూపిన ఉత్సాహం, "మెజారిటీ" సభ్యులు పాల్గొన్నారనే సంతృప్తి పార్టీ నాయకులలో విస్పష్టంగా గోచరించాయి.

తమదే "నిజమైన కాంగ్రెసు" అంటూ అధికారపక్షం చేస్తున్న ప్రచారం దృష్ట్యా, పార్టీ కార్యకర్తలు తమపక్షాన వున్నారని నిరూపించడానికి ప్రతిపక్షం కాంగ్రెసు మహాసభలక్ష్యం నాయకులకు సంతృప్తికరంగా నెరవేరింది

మహాసభ జరిగిన ప్రదేశంలో కానవచ్చిన ప్రధాని ఇందిరా గాంధిపై విమర్శ నేడు యు.పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా అరోపించారు. రాష్ట్రాల వెనుకబడినతనం కొంత తక్కువ స్థాయిలో వున్నది ఆర్థిక రంగంలో ప్రభుత్వం వైపల్యాలపైన నేడు ప్రసంగించినవారు తమ దృష్టిని హెచ్చుగా కేంద్రీకరించారు.

శ్రీ నందాపై శ్రీ రామ్‌సుభగ్‌సింగ్ విమర్శ

ఆర్థిక, సాంఘిక తీర్మానాన్ని ప్రతిపాదించిన డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ శ్రీ గుల్జారీలాల్ నందాను తీవ్రపదజాలంతో విమర్శించారు.

కాంగ్రెసు ఆమోదించిన కార్య క్రమాల అమలుకు పార్టీ నాయకత్వం అవకాశమని ప్రధాని చేసిన విమర్శను అయన ఖండించారు.

ఉత్తరప్రదేశ్ వెనుకంటి వుండడానికి ప్రధాని, ఆమె ప్రభుత్వం కారణమని

పరిపాలనా విధానంపై చర్చ సందర్భంలో ప్రతిపక్షం కాంగ్రెసు రష్యా వ్యతిరేక వైఖరి వ్యక్తమయింది.

సంఘ్ రాజ్య విస్తరణ కాంక్షను సంతృప్తిపరచడానికి ఇందిరా వంగి వంగి నడుస్తున్నదని విదేశాంగ విధానంపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ టి. చెంగల్వరాయుడు (ఎ.పి.) విమర్శించారు.

తీర్మానాన్ని సమర్థిస్తూ శ్రీ రవీంద్రవర్మ రష్యా, చికోస్లోవాకియా విషయంలో అనుసరించిన 'ఎడమ సాహసవాదాన్ని' విమర్శించారు.

నిరుద్యోగ సమస్య నివారణకు త్వరితగతిన

(మిగతా 4 వ పేజీలో)

ఎం.పి.ల మధ్య ముష్టియుద్ధం - భారతీయ పార్లమెంటరీ చరిత్రలో అపూర్వ సంఘటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — భారత పార్లమెంటరీ చరిత్రలో తొలిసారిగా మొదటి లోకసభలో ఇద్దరు సభ్యులమధ్య ముష్టియుద్ధం జరిగింది. ఈ బాహాబాహీ గుద్దులాట మొదలుగా స్పీకర్ కృతిలాన్ సభను అంగీకరించేవు చాలాసేపు ఎకాసేపు.

ఒక వైపున మార్క్సిస్టు సభ్యులు ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ లక్ష్మన్ మరొక వైపున ఇండియన్ నేషనల్ పార్టీ సభ్యుడు శ్రీ శరదన్ కౌంతో అరుచుకుంటూ తిట్టుకొంటూ వుండగా శ్రీ లక్ష్మన్ లేచి మార్క్సిస్టు సభ్యులు శ్రీ సత్యనారాయణ్ సింగ్ మీదకు పోయారు ఇద్దరు కలబడ్డారు.

దగ్గరోళ్ళు సభ్యులు వారిని విడగొట్టి శ్రీ లక్ష్మన్‌ను సభ నియమాలకు తీసుకుపోయారు. స్పీకరు సభను వాయిదా వేయడంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య సభ్యులు కలబడ్డ చోటుకు పోయి, ఆందోళనలో వున్న సభ్యులను తగ్గమని చెప్పారు.

అంతకుముందు సభలో కేరళలో కేంద్ర రిజర్వు పోలీసులను ఉపయోగించే సమస్యపై చర్చ. అదుపుదల విధించాయి స్పీకరు అధ్యక్షోపరాజి ఎంత ప్రయత్నించినా సద్దుమణగలేదు

సభ్యోత్తరాల సమయం అయిన వెంటనే మార్క్సిస్టు సభ్యుడు శ్రీ పి. రామమూర్తి సభా కార్యక్రమంలో చేరని అంశాన్ని లేవనెత్తబోయారు.

కేరళలో కేంద్ర రిజర్వు పోలీసు దళం ఉన్మాదపూరితంగా కొన్ని సందర్భాలలో సభ్యులపై ప్రవర్తించిన తీరును దానవాసు తొందని శ్రీ ఎ.కె. గోపాలన్ మంచి అభ్యంతరకరంగా వర్ణించి వివరించారని శ్రీరామమూర్తి చెప్పారు.

దానిపై శ్రీధరన్ మధ్యలో అందుకొని అది విషయంకాదని అన్నారు. సభా కార్యక్రమంలోలేని అంశాన్ని సభ్యుడు ప్రస్తావించడం సంప్రదాయమా అని శ్రీ లక్ష్మన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ స్పీకర్‌ను అడగాడు.

ఈ విషయమై ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాదిరే తనకు తెలియజేశారని స్పీకర్ అన్నారు. కేంద్ర రిజర్వు పోలీసులను సాధిక అవకాశాలే రంగంలోకి దింపుతారని తాను తెలియజేశానన్నారు

అంతేకాని, అందులు భారత ప్రభుత్వానికి బాధ్యత లేదన్నారు. అందుకే తానే ఆ సమస్యను సభలో ప్రస్తావించడానికి తాను ఇష్టపడలేదన్నారు

స్పీకర్ సమాధానంలో శ్రీ రామమూర్తి సంతృప్తిపరచలేదు. కేంద్ర రిజర్వు పోలీసు ప్రత్యక్షంగా కేంద్రం క్రింద పనిచేసే దళాలేనని. వారిపైన రాష్ట్ర ప్రభుత్వం కేవలం పర్యవేక్షణ తీసుకోలేదని ఆయన అన్నారు

దానిపై శ్రీధరన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయడానికి ప్రయత్నించారు కాని మార్క్సిస్టు సభ్యుడు శ్రీధరన్ మాట్లాడకుండా అడ్డుపడ్డారు.

కేంద్ర రిజర్వు పోలీసు కావాలని కేరళకు తరలించకోవడం రాష్ట్ర ప్రభుత్వమేనని, కేంద్రంకాదు అని స్పీకరు పేర్కొన్నారు.

ఇంతలో గందరగోళం మధ్యలో అడుగుపెట్టి సభ్యులు

1969 డిసెంబర్ 23 మంగళవారం
శ్రీప్రమ్మవామనంవత్సర మార్గశిర పూర్ణిమ
పూర్ణిమ: రా॥ 11-05 మృగశిర: ఉ॥ 7-51
వర్జ్యం: తె॥ 5-08 నుండి

1969 డిసెంబర్ 24 బుధవారం
శ్రీ ప్రమ్మవామ సంవత్సర మార్గశిర బ॥ పాడ్యమి
పాడ్యమి: రా॥ 1-16 ఆర్ద్ర: రా॥ 10-27
శే. వర్జ్యం: ఉ॥ 8-55 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అధ్యక్షోపన్యాసం

గాంధినగర్‌లో కాంగ్రెస్ మహాసభ వేదిక నుంచి అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేసిన ఉపన్యాసంలో అధిక భాగం ప్రధాని ఇందిరా గాంధి విమర్శకే వినియుక్తమైంది. కాంగ్రెసును రెండుగా చీల్చివేయడంలో ఆమె వహించిన ముఖ్యపాత్ర దృష్ట్యా ఇది సహజమే కూడా.

శ్రీ నిజలింగప్ప, గాంధినగర్ కాంగ్రెసులో పాల్గొన్న ఇతర ముఖ్య వక్తలుకూడా కాంగ్రెసు చీలికకు ఏకైక బాధ్యత శ్రీమతి గాంధిదేనని ఆరోపించారు. ఆమె సహచరులను వారెవ్వరూ ప్రస్తావించలేదు. ఇందులో కూడా అసంబద్ధమైన దేమీ లేదు. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఆమెను సమర్థించిన వారందరు తగినంత బలవత్తర కారణాలుండి ఆమెను సమర్థించలేదు. ఆమె ప్రధానమంత్రి. పైగా, నెహ్రూ కుహనా రైగా ఆమెకు దేశంలో కొంత పలుకుబడి వున్నది. బ్యాంకుల జాతీయకరణవంటి ఆకస్మిక తీవ్ర చర్య ద్వారా ఆమె పలుకుబడి మరింతగా పెరిగింది. ఈ కారణా లన్నిటిని చూచుకుని ఆమెను సమర్థించడమే తమకు క్షేమంగా భావించారు అవిధంగా వారు కాంగ్రెసును చీలిదీయడానికి ఆమె చేసిన ప్రయత్నానికి తోడ్పడ్డారు. అంతకంటె వారి పాత్ర ఏమీ లేదనే చెప్పవచ్చు.

అనైకమత్యం వేరు, విచ్ఛిత్తి వేరు. కాంగ్రెసులో అనైకమత్యం ఎప్పుడూ వున్నదే. కాగా, బెంగుళూరు ఎ. ఐ. సి. సి. తర్వాత కాంగ్రెసు రెండుగా చీలిపోవడానికి ప్రధాన బాధ్యత శ్రీమతి ఇందిరా గాంధిదే ననడంలో సందేహం లేదు.

బెంగుళూరులో పార్లమెంటరీ బోర్డు శ్రీ సంజీవరెడ్డిని రాష్ట్రపతి పదవికి తన అభ్యర్థిగా నిర్ణయించింది. శ్రీమతి గాంధి మొదట ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఆ తర్వాత సమాధానపడ్డారు. తానే స్వయంగా నామినేషన్ వేశారు ఇంతలో తిరిగి మనసు మార్చుకుని అంతరాత్మ వాదాన్ని ప్రారంభించి కాంగ్రెసు అధికార అభ్యర్థి వోటమికి ప్రత్యక్షంగా బాధ్యురాలయ్యారు. అంతేగాక, తన మాట కాదన్నవారందరిపైన కక్ష తీర్చుకోనడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు.

ఈ ప్రయత్నంలో కాంగ్రెసు విచ్ఛిత్తికి కారణంకాగల చర్యలను గైకొనడానికి కూడా ఆమె వెనుదీయలేదు. వాటిని సమర్థించుకొనడానికి, తన పదవిని దృఢతరం చేసుకొనడానికి వ్యక్తిగతంగా తన పలుకుబడిని పెంచుకొనడానికి బ్యాంకుల జాతీయకరణను ఒక సాధనంగా ఆమె వినియోగించుకున్నారు. అందుచేత కాంగ్రెసులో చీలిక కేవలం వ్యక్తిగత కారణాలతో వచ్చినదేతప్ప సిద్ధాంత సంబంధమైనది కానేకాదు

అయితే, కాంగ్రెసు ఆమోదించిన విధానాలు అమలు జరగకపోవడానికి బాధ్యు లెవరు? ఉభయ పక్షాలవారు ఒకరినొకరు నిందించుకుంటున్నారు. నిజానికి ఇందుకు కాంగ్రెసు సమష్టి నాయకత్వమే బాధ్యత వహించాలి. శ్రీ నిజలింగప్ప వర్గం చెబుతున్నట్టు ఒక ఏడాదిపాటు శ్రీ లాల్‌బహదూర్ ప్రధానిత్వ కాలాన్ని మినహాయిస్తే నెహ్రూ, శ్రీమతి గాంధిలే అధికారంలో వున్నారు. అయినా మొత్తం కాంగ్రెసు వైఫల్యాల బాధ్యత సుదీర్ఘకాలం అధికారంలో వున్నవారిపైనే త్రోసివేయడం తగదు. పదవీ ప్రలోభానికిలోనై ప్రజాసేవను విస్మరించినది కాంగ్రెసు సంస్థ నాయకత్వమే వారు కాదన్న ఈ బాధ్యత వారిని వెన్నాడుతుంది.

శ్రీమతి గాంధి నియంత కావాలని ప్రయత్నిస్తున్నారన్నది మరొక ఆరోపణ. ఇదికూడా అంగీకరించదగిన ఆరోపణ కాదు శ్రీమతి గాంధి బ్యాంకుల జాతీయకరణను స్వార్థానికి వినియోగించుకున్నమాట నిజమే తన ప్రతిష్ఠను పెంచుకోజూచిన మాట నిజమే. కాని, మన రాజ్యాంగంలో ఏ వ్యక్తియైనా నియంత కావడానికి వీలున్నదా? 1972లో జనరల్ ఎన్నికలు జరుగనున్నాయి వాటిలో ఆమె పార్టీ ఓడిపోతే ఆమె ప్రతిపక్షంలో కూర్చొనక తప్పుతుందా? పార్టీలో ఆమె నియంతృత్వం చెలాయించదలచడం వేరు. పార్టీలో ఆమె నియంతృత్వాన్ని సహించలేనివారు వెలుపలికి రానేవచ్చారు. ఇక మిగిలినవారు ఆమె నియంతృత్వాన్ని సహించడం, మానడం వారి ఇష్టాయిష్టాలకే వదలివేయాలి.

దేశంలో రాజకీయ సుస్థిరతకు భంగం కలిగించారన్నది శ్రీమతి గాంధిపై మరొక ఆరోపణ. ఇందులో కొంత నిజం లేకపోలేదు ప్రస్తుతం అమెది మైనారిటీ పార్టీ. కొన్ని ప్రతిపక్షాల సమర్థనతో ఆమె ప్రభుత్వం నడుస్తున్నది. ఇది ఎంతో కాలం కొనసాగకపోవచ్చు. ఒకవేళ తిరిగి ఎన్నికలు జరిగితే కేంద్రంలో ఏ పార్టికి మెజారిటి రాకపోవచ్చు. మిశ్రమ ప్రభుత్వమే శరణ్యం కావచ్చు. మిశ్రమ ప్రభుత్వాలు రాజకీయంగా ఎంత అస్థిరత్వానికి దారితీయగలవో రాష్ట్రాలలో మనకు అనుభవమే కేంద్రంలో కూడా అంతే కావచ్చు. ఇందుకు ఏకైక బాధ్యతను శ్రీమతి గాంధి వహించక తప్పదు.

తమ స్వార్థంకోసమై శ్రీమతి ఇందిర తీవ్రవాద ధోరణులను అనుసరించయిత్నిస్తున్నారన్నది మరొక ఆరోపణ. ఇది కూడా నిజమే ననడంలో సందేహం లేదు తీవ్ర చర్యలను అమలుచేసినా, చేయకపోయినా, ఆమె వాగ్దానాలు మాత్రం దేశీయులలో లేనిపోని ఆశలను రేకెత్తిస్తున్నాయి వాటిని నెరవేర్చడం కాంగ్రెసుకే కాదు, మరే పాలక పక్షానికీ ఇప్పటిలో సాధ్యం కాదు ఆదరణ సాధ్యంకాని వాగ్దానాలను చేయడంలో శ్రీమతి గాంధి నిప్పుతో చెలగాటమాడుతున్నారనే చెప్పాలి. ఇటి ఎట్టి విషమ పరిణామాలకు దారితీయగలదో ఊహించలేము.

"సిండికేట్ సోషలిజం"

అహమ్మదాబాద్ కాంగ్రెసులో రాజస్థాన్ సభ్యుని సూచన

గాంధినగర్, డిసెంబర్ 22 — రాజస్థాన్ నుంచి ఎ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ రామదుర్గదత్ కాంగ్రెసులో దీర్ఘకాల అధికారాన్ని "సిండికేట్ సోషలిజం" అన్నకొత్తపదాన్ని సృష్టించారు.

పార్టీలో చీలికవల్ల హర్షం ప్రకటిస్తూ, దేశానికి ఇది అత్యంత శుభదాయకమైన పరిణామమని, కొంది సంవత్సరాల క్రితమే ఈ "సిండికేట్ జేషన్" ప్రారంభమైందని శ్రీ జైన అన్నారు.

ప్రతిపక్షం కాంగ్రెసు వి నృత సమావేశంలో అధిక తీర్మానంపై వ్యవంగిస్తూ "సిండికేట్‌జేషన్"వల్ల పౌరశక్తులన్నవి కోరే పార్టీత్వం ఆర్థిక విధానాలకు బదులు భారతీయ శాస్త్రంలో ఉద్భవించిన విధంగా "అధ్యాత్మికపు సోషలిజం" నిర్మించగలదన్న అభిప్రాయాన్ని శ్రీ జైన వ్యక్తం చేశారు.

ఉచితంగా రైల్వే పాస్‌లు

కేంద్రోద్యోగు లందరికీ ఇచ్చే ఆలోచనలేదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — కేంద్ర ప్రభుత్వోద్యోగు లందరికి ఉచితంగా రైల్వే పాస్‌లు ఇవ్వాలని ప్రభుత్వం భావించడంలేదని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ వేదీ వేదు లోకసభలో అన్నారు.

రైల్వే బోర్డులోగాని, లేదా ఆ బోర్డు నిర్వహణ క్రిందగాని పనిచేసే ఉద్యోగులకు మాత్రమే ప్రత్యేక ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని అయన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రైల్వేల ఆర్థిక పరిస్థితి పెరిగి వున్నప్పుడు మాత్రమే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వోద్యోగు లందరికి ఉచిత రైల్వే పాస్‌లు ఇచ్చే విషయం పరిశీలిస్తుందని మంత్రి అన్నారు.

ఆర్థిక, సాంఘిక విధానం తీర్మానానికి ప్రతిపక్ష కాంగ్రెసు మహాసభ ఆమోదం

ప్రతి గ్రామానికి మంచినీటి సదుపాయం కల్పనకు ప్రాధాన్యం యివ్వాలని శ్రీ రామ్‌సుభగ్‌సింగ్ వివరణ

గాంధినగర్, డిసెంబర్ 22 —

రెండు గంటల చర్చల తరువాత ప్రతిపక్ష కాంగ్రెసు 73వ మహాసభ నేడు ఆర్థిక, సాంఘిక విధానంపై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

లోకసభలో ప్రతిపక్షం కాంగ్రెసు నాయకుడు డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ తీర్మానంపై చర్చ సందర్భంలో వ్యవంగిస్తూ దేశ సమస్యలకు సరైన జవాబు కష్టానికి లగిన ప్రతిఫలం యివ్వడం, సమానావకాశాల కల్పనకు ప్రాధాన్యం యివ్వడం ద్వారా లభించగలదని అన్నారు.

ప్రతి గ్రామానికి విద్యుత్ శక్తి వస్తుందికి మంచినీటికి గొలవు బావి సమకూర్చడానికి ఇతర కార్యక్రమాలకంటె అధిక ప్రాధాన్యం యివ్వాలని అయన అన్నారు.

నిరుద్యోగులైన యువకులకు ఉద్యోగ అవకాశాలు చూపించవలసిందుకు అయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రతి విషయాన్ని ప్రధానితో సంప్రతించి చేయవలసివుంటే ప్రణాళికలు అమలు జరగవని అన్నారు.

శ్రీ గుల్జారీలాల్ నందా ప్రణాళికాశాఖను నిర్వహించారని, ప్రణాళికలు వక్రమంగా లేవని అయన అన్నారు.

"శ్రీ నందా గుజరాత్ నిధిని పెట్టి హర్యానా వెళ్ళారు. తిరిగి రాజకీయ "అదృష్టం" లభిస్తుందని ఆశతో గుజరాత్ వచ్చారు. అయన ప్రణాళికలకింద యువకుల గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణాలకు వలస వెళ్ళవలసివస్తుందని అన్నారు.

కాంగ్రెస్ ఆమోదించిన విధానాలను అమలుజరపకపోవడానికి పార్టీ నాయకత్వం బాధ్యతగా ఇందిరాగాంధి చేసిన ఆరోపణను డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ తీవ్రంగా విమర్శించారు.

రెండు అవసరాలకు ఎదురుపోకుండా ఫ్యాక్టరీల నిర్మాణంలో ప్రభుత్వం ఉత్సాహపడిన విధానాన్ని అనుసరించింది. మిశ్రమార్థిక వ్యవస్థకు ప్రైవేటురంగంలో ఏర్పాటు చేయకపోతే ఎక్కడ రంగంలో ఎందుకు ఏర్పాటు చేయరాదని అయిన ప్రశ్నించారు.

యు పి కి చెందిన శ్రీ శివనారాయణ్ ప్రసంగిస్తూ దేశంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచూపుతున్నారని అన్నారు. ఇందుకు ఉదాహరణగా అయన తూర్పు ఉత్తరప్రదేశ్‌ను పేర్కొన్నారు.

దేశఅంతరంగిక వ్యవహారాలలో "సోషియల్ రిస్క్" ప్రభుత్వం ప్రవేశం పెరుగుతున్నదని అయిన హెచ్చరించారు.

గుజరాత్‌కు చెందిన శ్రీ బ్రహ్మకుమార్ భట్ మాట్లాడుతూ అధికారపక్షం కాంగ్రెసు చదువుతున్న "బోనస్‌ఖాన్ని" అపహేళన చేశారు. "తమ సమస్యలను పరిగా చెప్పిందని వారిపద్ద నుంచి మాకు బోనస్‌ఖాన్ని వస్తే పరిశీలిస్తాం అవసరంలేదు" అని అన్నారు.

కేరళకు చెందిన శ్రీమతి కమలం మాట్లాడుతూ జాతీయ ఆర్థిక విధానాన్ని పూర్తిగా మార్చాలని అన్నారు, ప్రధాని ఇందిరా గాంధి. ఆమె అమలుపరుస్తున్న కొన్ని పథకాలు "కుడక్షేత్రంలో" కలవు అందాయని ఆమె అన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రి శ్రీ లక్ష్మీరామన్ ఆచార్య మాట్లాడుతూ అవేళంలో కొట్టుకు పోరాదని, కడచిన 22 సంవత్సరాలలోను ఎటి అభివృద్ధి లేదని విమర్శించారాయన అన్నారు.

భూమిపై హక్కు రద్దు

భూమిపై వ్యక్తిగత ఆస్తి హక్కును రద్దుచేయాలని శ్రీ లక్ష్మీరామన్ ఆచార్య కోరారు.

అప్పుడే గాంధికి కలలుకన్న రామరాజ్యం రాగలదని అన్నారు.

అస్సాంకు చెందిన శ్రీ జె. ఎన్. హజారిక మాట్లాడుతూ, ప్రధాని ఇందిరా గాంధి పదవినుంచి గౌరవప్రదంగా తొలగాలని అన్నారు. విదుపేదల పంపకమంకోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని మార్చడానికి బదులు ప్రధాని ఇందిరాగాంధి తమ మంత్రివర్గ సహచరులను తొలగించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త మాట్లాడుతూ రాష్ట్రాలలో అభివృద్ధి కుంటాపడడానికి కారణాలను నిర్ణయించేందుకు కమిషన్ నియమించాలని కోరారు.

ఉత్తరప్రదేశ్ అభివృద్ధి దెబ్బతినడానికి యు పి నాయకత్వం కారణమని ప్రధాని ఇందిరాగాంధి చేసిన ఆరోపణను శ్రీ సి. బి. గుప్త ప్రస్తావించి, ఇందుకు "ప్రధాని, కేంద్ర మంత్రివర్గం పట్టుకు కారణం కాదా?" అని ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం రాక పూర్వం ఉత్తరప్రదేశ్‌లో తలసరి ఆదాయం మిగిలిన రాష్ట్రాలకంటె కొద్దిగా హెచ్చు అని, స్వాతంత్ర్య తదుపరి సందర్భ ప్రణాళికలు అమలు చేసిన తరువాత యు.పి. లో తలసరి ఆదాయం పడిపోయిందనిఅన్నారు.

"ఇందుకు ఎవరిని నిందించాలి?" అని అయనప్రశ్నించారు."ప్రధాని,ఆమె మంత్రి వర్గాన్ని ప్రజాశక్తి సంఘాన్ని" అనిఅయన అన్నారు.

ముగ్గురు ప్రధానులు యు. ఎ. కి చెందిన వారైనప్పటికి ఆ రాష్ట్రం వెనుకబడిన తనం తొలగించుకు సహాయపడ లేదని అయనన్నారు.

బిల్లులు విపరీతంగా సంవదను పేరలించడానికి కారణం లైసెన్సులను జారీ చేసే విధానమని అయన విమర్శించారు.

"దేశంలో పేదరికానికి నాయకులదే బాధ్యత"

భువనేశ్వర్ బహిరంగ సభలో పరిహద్దు గాంధి విమర్శ

భువనేశ్వర్, డిసెంబరు 22 — తమ ప్రస్తుత విశ్వాస జీవితం పెరుగుదలకు, పేద, నిరాయుధ, స్వాతంత్ర హక్కుల వ్యక్తులకు ఓటు చేయవలసిందిని, ఖాసీ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ విన్న అన్ని జాతులవారు ఆ పేద ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విన్న సాయంత్రం గొప్ప బహిరంగ సభలో ప్రసంగిస్తూ, దేశంలో పేద రికానికి నాయకత్వానిదే బాధ్యతయని బాదాఖాన్ నిందించారు.

ఇరవై సంవత్సరాల తర్వాత కూడా స్వాతంత్ర్యం పరిణామాన్ని దేశంలోని పేద ప్రజలు వారు ఏ మతానికి చెందిన, అనుభవంలేకపోయారని వారి ఆశలు నెరవేరలేదని అయిన చెప్పారు.

ఘన స్వాగతం

బాదాఖాన్ విన్న ఉదయం పండర్‌పూర్ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు ఘన స్వాగతం లభించింది.

రాత్రి గవర్నరు డాక్టర్ ఎస్. ఎస్. అన్సారి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మహాతాబ్, ఉన్న ముఖ్యమంత్రి శ్రీ ప్రధాన్ అయనకు స్వాగతం చెప్పారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చారు.

బొంబాయి కాంగ్రెసు మహాసభకు మోటార్ ఆపరేటర్ల తోడ్పాటు

బొంబాయి, డిసెంబర్ 22 — బొంబాయి మోటార్ యజమానుల సమాఖ్య ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్‌కు పూర్ణమద్దతు అందడానికి నిర్ణయించింది.

పాలకపక్షం కాంగ్రెసు మహాసభకు విజయవంతం చేయడానికి అన్ని విధాల తోడ్పడాలని కూడా వారు నిశ్చయించుకున్నారు.

దేశిగెల్లె పారిశ్రామిక నిధిమోగింతడానికి పెక్కు కార్లను, టాక్సీలను, బస్సులను మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అప్పగించనున్నట్టు యజమానుల సమాఖ్య పేర్కొంటోంది.

సిండికేట్ వ్యతిరేక నినాదాలు

గాంధినగర్, డిసెంబరు 22 — ప్రతిపక్షం కాంగ్రెసు మహాసభ తరువాత తిరిగి అహమ్మదాబాద్ వెళ్ళడానికి రిక్షాలో వస్తుండగా పోలీసులు లేక చిక్కుపడిన పెద్దాది ప్రజలు శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ హితేంద్రదేశాయ్ వచ్చి తమ ఇబ్బందులను వివరాలు కోరారు.

విపరీతమైన ఉరిలో గడగడ వణికిపోతూ వారు "సిండికేట్ ముర్దాబాద్" అంటూ నినాదాలు చేశారు.

పేదలపై కూర్చున్న కొందరు ప్రజలను కాంతవరపడడానికి వెళ్ళారు, గుజరాత్ రవాణా మంత్రి రవాణా ఏర్పాటులపై హామీ విచ్చారు.

గాంధినగర్ నుంచి అహమ్మదాబాద్‌కు తిరిగివస్తున్న కారు, బస్సులు నిర్మాణ వద్ద ట్రాఫిక్ అవరోధంతో నిలిచిపోవలసి వచ్చినవి.

దానితో రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలిగింది.

రాకపోకలు ఇబ్బంది వలన ఎస్. ఎస్. పి. ఏర్పాటుచేసిన విరసన ప్రదర్శనలో పాల్గొనేవారు కాంగ్రెస్ నగరకు సకాలంలో రాలేకపోయారు.

అహమ్మదాబాద్‌లో బస్సులు లభించకపోవడం వలన మహాసభ ముగిసిన గంటకు ప్రదర్శకులు కాంగ్రెస్ నగరకు వచ్చారు.

విన్న అర్థరాత్రి సమయంలో నిర్మాణ వద్ద బస్సు బోల్తాపడగా 35 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

గాయపడినవారిలో అయిదుగురు మిసహా మిగిలినవారికి ప్రథమ చికిత్సచేసి అనుమతి మంది పంపివేశారు.

బొంబాయిలో పి.టి.ఐ. సిబ్బంది సమ్మె

బొంబాయి, డిసెంబరు 22 — బొంబాయిలో పి. టి. ఐ. వార్తా సంస్థ కేంద్ర కార్యాలయానికి చెందిన 300 మంది ఉద్యోగులు నేటి ఉదయం 8 గంటల నుంచి సమ్మె ప్రారంభించారు

15 శాతం బోనస్ యివ్వాలని కోరుతూ వారు లాంఛనంగా సమ్మె జరిపారు.

ఎ. ఐ. సి. సి. సభ్యుని మనసు మార్పు

ప్రజానురాగానికి ముగ్ధుడై ప్రతిపక్షం కాంగ్రెసులో వుండడానికి నిర్ణయం

గాంధినగర్, డిసెంబర్ 22 — ప్రతిపక్షం కాంగ్రెసు పక్ష ప్రజలు చూపిన అమిత ఆదరాభిమానాలకు తాను ముగ్ధుడనై, పాలకపక్షం కాంగ్రెసు బొంబాయి మహాసభకు వెళ్ళే తలంపును విరమించినట్లు వెల్లడించిన రాజస్థాన్‌కు చెందిన ఎ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ అదరీశ్వరి ప్రసాద్ శర్మ ప్రకటించారు.

శ్రీ శర్మ కిందటి వారంలో ఢిల్లీలో జరిగిన ఎ ఐ.సి.సి. రిక్విజిషన్ సమావేశానికి హాజరయ్యారు.

ప్రతిపక్షం కాంగ్రెసు విస్తృత సమావేశంలో ఆర్థిక విధానంపై జరిగినతీర్మానందర్భంలో మాట్లాడుతూ శ్రీ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించారు.

గాంధినగర్, బొంబాయి కాంగ్రెసు మహాసభలు రెండింటికి హాజరుకాగల నని అయిన తెలిపారు ప్రకటించారు.

"సుసంఘటిత ప్రచార కార్యక్రమం అవసరం"

అధికార కాంగ్రెస్ సాహిత్య ఉప సంఘం సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 22 — ప్రస్తుతం కాంగ్రెసులో ఎదుర్కొంటున్న సిద్ధాంత సంబంధమైన సవాల్ అని, అందులకు సుసంఘటిత ప్రచారం ద్వారా దానిని ఎదుర్కొనవలసి ఉంటుని బొంబాయిలో జరిగే అధికార కాంగ్రెస్ మహాసభ ఏర్పాటు చేసిన ప్రచురణ, సాహిత్యవిభాగం ఉపసంఘం తన నివేదికలో తెలియజేసింది.

ఆ ఉపసంఘానికి పాలమెంటు సభ్యుడు శ్రీ జోకిమ్ ఆల్వా అధ్యక్షులు. శ్రీ కె. డి. మాలవ్య కన్వీనరు.

ఎ. ఐ. సి. సి. ప్రచారం, సాహిత్యం, సాంఘిక సదస్సులు కలిగినవి. ఉన్నత స్థాయిలోను ఉండాలని ఉపసంఘం అభిప్రాయపడింది. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలన్నీ అన్నిహంగులూ కలిగిన ప్రచార కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఆ ఉపసంఘం సూచించింది.

విద్యారంగంలో అమెరికా సహాయం

రెండు పథకాల అమలులో తోడ్పాటుకు సైన్స్ ఫౌండేషన్ అంగీకారం

హైదరాబాద్, డిసెంబర్ 22 —

విద్యారంగంలో రెండు పథకాలను అమలు జరపడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తోడ్పడడానికి అమెరికన్ సైన్స్ ఫౌండేషన్ అంగీకరించినట్టు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి. ఆర్ దాస్, గతరాత్రి ఇక్కడ చెప్పారు.

స్థానికంగా దొరికే ముడి సరుకులతో రాసాయనిక రసాలు పరికరాలు ఉత్పత్తి చేయడంలో తోడ్పడడానికి నిపుణులు ఇక్కడకు వస్తారని, ఇందువల్ల పారిశ్రామికులకు, ఇప్పటికంటే ఎక్కువగా సైన్స్ పరికరాలు లభ్యం కావడానికి తోడ్పడుతుందని అయిన చెప్పారు.

రెండవ పథకం క్రింద, మంచి విద్యా విధానం కొరకు కరిక్యులం రూపొందించడానికి విద్యాశాఖకు అమెరికన్ నిపుణులు సహాయపడతారు.

కొద్దిపాటి సవరణలతో ఈ పథకం దేశం మొత్తానికి వర్తిస్తుందని తాను భావిస్తున్నట్టు శ్రీ దాస్ చెప్పారు.

ఈ సమస్యపై ఒక నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానని అయిన వాగ్దానం చేశారు.

శ్రీ డి. ధర్మారావు, శ్రీ సి. రామానాథన్ అతిథులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ఎ. బి. నరసింహారావు అయ్యవారు అధ్యక్షత వహించారు. శ్రీ కె. ప్రభాకరెడ్డి, ఇతర విద్యాశాఖాధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

ఢిల్లీలో చంద్రశకలాల ప్రదర్శన

ఈనెల 25 నుంచి 28 వరకు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — చంద్రోదయం నుంచి అపోలో-11 యాత్రికులు తెచ్చిన రాతి శకలాల నమూనాను ఈ నెల 25 నుంచి 28 వరకు ఇక్కడ బహిరంగంగా ప్రదర్శిస్తారు.

మైక్రోబియా అనే పాంథెరిక నమూనాలను, ప్రపంచ వ్యాప్తిగా ప్రదర్శిస్తున్న పెక్కిరిటిలో ఒకటి దాని బరువు 28.5 గ్రాములు.

ఇందియాలో దీని ప్రదర్శన సందర్భంగా, చంద్రశకలాల గురించి అవగాహన చేసుకొన్న ఇరువురు భారతీయ శాస్త్రవేత్తలు వాటి శాస్త్రీయ అంశాలపై ప్రసంగిస్తారు.

విజయవాడలో వైద్య కళాశాల స్థాపనావశ్యకత

డాక్టర్ చౌదరి దంపతుల సన్మానసభలో కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 22 — పట్టణంలో మెడికల్ కాలేజి స్థాపించవలసిన అవసరం ఎంతైనా కలదని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు విన్న ఇక్కడి సూచించారు.

డాక్టర్ డి. వి. చౌదరి, ఆయన సతీమణి డాక్టర్ జనకపూర్ణ చౌదరి విదేశాలలో తమ అధ్యయన యాత్రనుంచి తిరిగివచ్చిన సందర్భంలో ఏర్పాటుచేసిన విజ్ఞాన సభలో డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, మెడికల్ కాలేజి స్థాపనకు ప్రయత్నించాలని, విదేశాలలో శిక్షణలు తిరిగివచ్చిన వైద్య నిపుణులు ప్రజలకు ఇతోధికంగా తోడ్పడాలని కోరారు.

డాక్టర్ డి. వి. చౌదరి లండన్‌లో వేమరీ హార్లీ హాస్పటల్‌లో కార్డియాలజీలోను, శ్రీమతి జనకపూర్ణ చౌదరి కిటుంబ నియంత్రణలోను నిష్ణాతులుగా అధ్యయనం గావించారు.

సభా రంభంలో శ్రీ వంపా నిరంజన్ సన్మానితులను పరిచయం చేశారు. తమకు అందిన సన్మానానికి డాక్టర్ డి. వి. చౌదరి దంపతులు సముచిత రీతిన ప్రత్యుత్తరమిస్తూ, విదేశాలలో తమనిజపైన అనుభవాలను వివరించారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు కలదన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

గాహన చేసుకొన్న ఇరువురు భారతీయ శాస్త్రవేత్తలు వాటి శాస్త్రీయ అంశాలపై ప్రసంగిస్తారు.

ప్రధాని చేపట్టిన కమ్యూనిస్టు పద్ధతులు

శ్రీ నిజలింగప్ప విమర్శ

గాంధినగర్, డిసెంబర్ 22 — శ్రీమతి ఇందిరా గాంధి తన చర్యలద్వారా కమ్యూనిస్టులకు పాక్షికంగా తోడ్పడడంతోపాటు, తన స్వప్రయోజనంకోసం కొన్ని కమ్యూనిస్టు పద్ధతులను కూడా అనుసరిస్తున్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విన్న ఇక్కడి ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ అన్నారు.

ఆమెను అలా అర్థంచేసుకోకుండా పదలివేసినట్లయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీలాగ ఒకరోజున ఆమెకూడా తాను "అనారికి ప్రభుత్వానికి" ప్రధానమంత్రినని ఒప్పుకోక తప్పదన్నారు.

అయిన ఇంకా ఇలా అన్నారు:

"ప్రజలు యిప్పటికే కమ్యూనిస్టు పరిపాలనంటే ఏమిటో కొంతప్రత్యక్షానుభవం ద్వారా తెలుసుకొన్నారు.

పశ్చిమ బెంగాల్, కేరళలో ప్రజల విశ్వాసమైన పనులు ఎరిష్కారం కాలేదు. పరికరాలు, పాధారణ ప్రజా జీవితమే క్షీణదశకు చేరుకుంది: ప్రమాదంలో పడింది.

ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీయే తానొక అనారికి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నానని చెప్పుకోవడం గమనించతగ్గది. అలాగే శ్రీమతి గాంధిగారు వచ్చితే, ఒక రోజున ఆమె కూడా అలాగే ఒప్పుకోవచ్చు.

ప్రతిపక్షం కాంగ్రెసు మహాసభ

సభకు హాజరయిన ప్రజల సంఖ్యపై భిన్నాభిప్రాయాలు

కాంగ్రెసు నగరి, డిసెంబర్ 22 — వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలో మధ్యంతర ఎన్నికలు జరగ వచ్చునని మాజీ ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

ప్రతిపక్షం కాంగ్రెసు మహాసభలో శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ ఈ విషయం పేర్కొన్నారు.

మహాసభకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు హాజరుకావడంతో ఉత్సాహం పొంది శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధిని మధ్యంతర ఎన్నికలలో పోటీచేసి అధికారాన్ని విజయం కొనవలసిందిగా సవాలు చేశారు.

ప్రజలు సుమారుగా 85 మంది ప్రధాని ఇందిరా గాంధితో పాటు, ప్రతిపక్షం కాంగ్రెసుతో వుర్మారని శ్రీమతి సుచేత కృపలానీ అన్నారు.

మహాసభకు దాదాపు ఎనిలక్షలమంది హాజరయినట్టు శ్రీ నిజలింగప్ప అంచనా.

మహాసభకు హెచ్చుమంది అహమ్మదాబాద్ నుంచి వచ్చారు. గుజరాత్ ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన 421 బస్సులు, అహమ్మదాబాద్ మునిసిపల్ బస్సు బోర్డుకు చెందిన 75 బస్సులు అహమ్మదాబాద్ నుంచి మహాసభకు ప్రజలను తీసుకువచ్చాయి.

500 టాన్సీలు, మూడువేల ఆటోరిక్షాలు కూడా రకరాలుగా తోడ్పడ్డాయి.

మహాసభకు హాజరయిన ప్రజలు మూడు లక్షలకంటే వచ్చునని పరిశీలకులంటున్నారు. అయితే కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్.ఎన్. మిశ్రా అయిదు లక్షల మంది తచ్చారని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప దృష్టిలో పది లక్షలమంది హాజరయ్యారు.

సోషలిజానికి ప్రథమచర్య..

ప్రధాని శ్రీమతి గాంధికి శ్రీమతి సిన్హా సూచన

అహమ్మదాబాద్, డిసెంబరు 22 — దోపిడీదారుల్ని ప్రధాని శ్రీమతి గాంధి ప్రభుత్వ డిపాజిట్ బాండ్లలో మధ్యంతర

"శ్రీమతి గాంధి సోషలిజం పైపై నటన మాత్రమే"

ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలో శ్రీమతి సుచేతా కృపలానీ విమర్శ

గాంధినగర్, డిసెంబర్ 22—

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి సోషలిజం "పైకి కనిపించే ప్రదర్శన ("షో")" మాత్రమేనని, స్వభావంలో, ప్రవర్తనలో ఆమె "రాణీ" అని నిన్న ఇక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలో ప్రసంగిస్తూ శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు.

శ్రీమతి గాంధి లక్ష్యం ఎలాగైనా అధికారే నదివిగానే వుండాలని, అందుకనే ఆమె కమ్యూనిస్టుల నుంచి, ఆకాలీ నుంచి, డి. ఎం. కె నుంచి సహాయం తీసుకోడానికి కూడా సంకోచించిందారని శ్రీమతి కృపలానీ అన్నారు.

ఇందుకోసమే ఆమె చెకోస్లొవాకియాలో సోవియెట్ దళాల కిరాతకాన్ని అందించగల శ్రీమతి కృపలానీ అన్నారు. దళారీ కోళ్ళం కల్పించుకోవడానికి కూడా అందుకే అన్నారు. అక్కడ మైనారిటీ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కొనసాగనిచ్చేది కూడా అందుకే నన్నారు.

అలాగే శ్రీమతి గాంధి సంజయ్, హర్యానా మధ్య, మహారాష్ట్ర-మైసూరు మధ్య సరిహద్దు వివాదాలలో రాజకీయ లాభం ఆడుతున్నారని శ్రీమతి కృపలానీ విమర్శించారు.

కాని "వామపక్ష" శక్తులపై ప్రజలకు నెదురుచూపులు ఇక్కడి సమీకృతులైన మహార్ సంఘాల ప్రతినిధులే ఇందుకు విరుద్ధంగానని ఆమె అన్నారు.

శ్రీ దేశాయ్ ప్రసంగం

తమ పార్టీకి ప్రజాస్వామ్యంలో విశ్వాసంవుందని, ప్రజా తీర్పును అమోదించడానికి కాము సంకోచించమని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

అధికార పక్ష కాంగ్రెస్‌వారి "క్విట్ ఇండియా పార్టీ" విధానాన్ని ప్రస్తావించి, కొంతకాలం పాటు ఈ విధానానికి వేర ప్రజలు మోసపోవచ్చుగాని, లోకాయా అందరినీ మోసగించజాలరని శ్రీ దేశాయ్ అన్నారు.

అర్థనైతికేవన్ కాంగ్రెస్ మాత్రం చూస్తూ కూర్చోవని, చీలికను ముందున్నంత బలమైనదిగా కాంగ్రెస్ రూపొందించేందుకు ప్రజల చైతన్యవంతులను చేస్తూ వెళుతుందని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీ జగజీవన్‌రామ్ తన అదాయపు పన్నుకు చెల్లించ సంపన్నరాలుగానూ, పన్నుల పన్నును నాలుగేండ్లుగాను చెల్లించకుండా పన్నుండుటచే రాష్ట్రపతి చవిటికి అర్హుడిగా పనికిరాడని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు మహారాష్ట్ర విధాన సభ్యుడు శ్రీ దేశాయ్ చెప్పారు.

'సమూల ఆర్థిక మార్పులు అవసరం'

శ్రీ మసూభాయ్ షా చే ఆర్థిక తీర్మానం

గాంధినగర్, డిసెంబరు 22— దేశంలో విద్యుద్యోగం శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పిన "క్విట్ పావర్టీ" నినాదం వల్ల పోదని, సమూలమైన ఆర్థిక మార్పులు అందుకు అవసరమని కేంద్ర మాజీ మంత్రి శ్రీ మసూభాయ్ షా పిల్లి ఇక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలో ఆర్థిక తీర్మానాన్ని ప్రవేశపెడుతూ చెప్పారు.

విద్యుద్యోగ విద్యార్థులకు విస్తృత కార్యక్రమాన్ని రూపొందించవలసిన బాధ్యత అధికారంలో వున్నవారిదేనని ఆయన అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ జరిగి వారాలు మాసాలు గడిచిపోయినా, ఈ విషయంలో ఎలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించలేకపోవడం విచారకరమని శ్రీ షా అన్నారు.

"కాస్ట్ ప్రోగ్రాం"కింద వార్షిక వ్యయం 1కోటి 100 కోట్లు తేలాయంటారని ఆయన మండించారు.

తమిళనాడుకు చెందిన శ్రీమతి టి.ఎస్. అనంతనాయకి మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు ఎప్పుడు పర్యవసానాలు ప్రజలపై ఎదురవుతాయని చెప్పారు. అలా అయితేనే పెట్టుబడిపై గరవారికి సరిగ్గా పనులు జరుగుతాయి. విద్యార్థి విద్యార్థులకు విద్యుద్యోగులకు ఉద్యోగ వసుపాయాలు కల్పించడంలో యువజనులు ఆందోళనలు చేస్తారని అన్నారు.

గాంధి సీమల్లో ప్రారంభిక యోజనా ప్రారంభించడానికి పార్లమెంటరీ తరఫున ప్రత్యేక ప్రోత్సాహాలు (ఇన్సెంటివ్స్) కల్పించాలని ఆమె చెప్పారు.

విద్యావంతులనేగాక గ్రామాలలోని విద్యార్థులను కూడా ఉపాధి కల్పించాలని, వారికి విద్యుద్యోగ శిక్షణ [illegible] రాష్ట్రాలు అమలపరిస్తున్న విధానాన్ని కూడా తీర్మానం అందించింది.

ఈనాడు (మంగళవారం) అగ్రరాష్ట్రాలు, మధ్యమ రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు ఉన్నాయని చెప్పింది.

అగ్రరాష్ట్రాలు "పరిమిత సార్వభౌమాధికార" సూత్రాన్ని చిన్న రాష్ట్రాలపై తమ మాటను చెల్లుబాటు చేసుకోవడం కోసం [illegible] ప్రయత్నిస్తున్నాయని శ్రీ తంగల్వరాయన్ అన్నారు.

ఈ విషయంలో భారత ప్రభుత్వం లొంగిపోయినట్లయితే ప్రజల్లో అయిన అన్నారు. మహాసభలో సోవియెట్‌కు వ్యతిరేకంగా స్నేహపూర్వకంగా లేదన్నారు.

అయినా ప్రభుత్వం, సోవియెట్ విస్తరణ వాదాన్ని సంతృప్తిపరచేందుకు లొంగిపోతుందని అయిన అన్నారు.

"రష్యా ప్రభావానికి ప్రభుత్వం లొంగుబాటు"

విదేశాంగ విధాన తీర్మానానికి ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభ ఏకగ్రీవ మోదం

గాంధినగర్, డిసెంబర్ 22—

సోవియెట్ విస్తరణ వాదాన్ని సంతృప్తిపరచేందుకు కేంద్ర ప్రభుత్వం సోవియెట్‌కు లొంగిపోతోందని నే డిక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలో విదేశాంగ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ తంగల్వరాయన్ విమర్శించారు.

తరువాత తీర్మానాన్ని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

చెకోస్లొవాకియాపై సోవియెట్ దాడి తరువాత సోవియెట్ తెచ్చిపెట్టిన "పరిమిత సార్వభౌమాధికార" సిద్ధాంతాన్ని శ్రీ తంగల్వరాయన్, తీర్మానాన్ని బలపర్చిన శ్రీ రవీంద్రవర్మలు విమర్శించారు. ఈ సిద్ధాంతాన్ని చిన్న దేశాలు ఎదిరించి నిలబడాలని వారు అన్నారు.

ప్రపంచంలో నెలకొన్న పరిణామాల దృష్ట్యా భారత ఆలీన విధానంలో మార్పులు రావాలని శ్రీ తంగల్వరాయన్ మండించారు.

నేటి ఆలీన విధానం ఎంత వ్యర్థంగా అయిన జరుగుతుందో తీర్మానం చెబుతోంది. ప్రభుత్వం తన వైఖరులను మార్చుకోవాలని శ్రీ తంగల్వరాయన్ అన్నారు.

ప్రపంచంలో ఎవరికివారు తమ తమ [illegible] స్వార్థపరులుగా మారుతున్నారు గాని, తమను ఎక్కడైనా నెలకొలిగా మాట్లాడడం లేదన్నారు.

ప్రపంచ దేశాల మధ్య భారత ప్రతిష్ఠ దాలా హీనస్థితిలో వుందన్న సత్యాన్ని శ్రీ దినేష్‌సింగ్ ఉపన్యాసకులు మూడ విధాన చిన్నవారని అన్నారు.

చిన్న దేశాలను ఆదరించేటి అగ్రరాజ్యం ఇప్పుడు వ్యతిరేకించేది పోయి, ప్రభుత్వం అగ్రరాజ్య కుట్రలకు లొంగిపోతోందని శ్రీ రవీంద్రవర్మ అన్నారు.

గ్రామీణ రంగానికి అధిక ప్రాధాన్యత

ప్రతిపక్ష కాంగ్రెస్ ఆర్థిక తీర్మానంలో విశిష్టత

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

గాంధీనగర్, డిసెంబర్ 22— విషయ నిర్ణయ సమితి ఆమోదించిన ఆర్థిక, సాంఘిక తీర్మానంలో ప్రధాన మంత్రిని ప్రధానంగా ఇబ్బందిపెట్టేవిగా కాకుండా జాగ్రత్తలతో వారిని ఎదుర్కొనే ధోరణి కనిపిస్తుంది.

తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ నందేశ్వర రెడ్డి తీర్మానాన్ని రూపొందించేటప్పుడు ఆచరణ సాధ్యం అవుతుందా, కాదా అనేది ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవడం జరిగిందని చెప్పారు. అందువల్లనే విదేశీ ప్రయివేట్ బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ పట్టిన పదవరణను దాదాపు ఏకగ్రీవంగా తొలగించేయడం జరిగింది.

తీర్మానంలో ప్రధాన మంత్రి విషయం ప్రత్యక్షంగా పేర్కొనకుండా, పరోక్షంగా ప్రస్తావించడం జరిగింది.

"నిర్ణయాలు తీసుకోవడంలో తడబాటు ఉంటుంది. విధానాలలో గందరగోళం అభివృద్ధికి ఆటంకంగావుంది" అని ఆ తీర్మానంలో తెలియజేశారు.

ప్రధానవర్గంలో వి రాజాలు ప్రవేశపెట్టిన రద్దును వ్యతిరేకిస్తే, ఇక్కడ శ్రీ దాదూ భాయ్ దేశాయ్‌వంటి వారి పైచేతులు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించాయి. సంపద అసమానతలను తొలగించడానికి లెవీ విధించాలని మాట్లాడడం మానివేయాలని కాంగ్రెస్ [illegible] ఉపన్యాసకులు కోరారు.

ఒకప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ దాటుకు దాగుకున్నవారే యిప్పుడు అయిన విమర్శిస్తున్నారని చెప్పడం ద్వారా వారికి ఆయన తనకు తమగానే చిన్న వర్గంలోకి వెళ్ళిపోయారు.

అహమ్మదాబాద్ కాంగ్రెస్‌లో నాయకుల ప్రసంగాలు

శ్రీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— అధికార కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ మాట్లాడుతూ అహమ్మదాబాద్ కాంగ్రెసులో అమ్మపై చేయబడ్డ ఆరోపణల గురించి కాము పట్టించుకోనవలసిన చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ ఇలా చెప్పారు.

"మేము ఈ ఆరోపణల గురించి పట్టించుకోవడం లేదు. వారు (అహ్మదాబాద్ కాంగ్రెసులో సమావేశమైన వారు) మమ్మల్ని దూషించడం ద్వారా సంతృప్తి పడి వుండవచ్చు. కాంగ్రెసులో చీలిక అనేది ఎలా వచ్చిందో మేము అదుపులో పెట్టగలుగుతున్నాము. భవిష్యత్తులో మేము ఎలా ఎదిరించగలమో చెబుతాము. వారు మమ్ము దూషించారు. మేము వారికి తగిన సమాధానే జవాబు చెప్పాము. ఆ పద్దం పూర్తి అయింది."

లెఫ్టిస్టుగా ప్రధాని వర్ణన

అవివేకమని కేంద్రమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు వ్యాఖ్య

ఇండోర్, డిసెంబర్ 22—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని లెఫ్ట్, కమ్యూనిస్టు, కమ్యూనలిస్టు, లేదా ప్రాంతీయవాదులు అని చిత్రించడం అవివేకమని మొన్న ఇక్కడ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు వ్యాఖ్యానించారు.

శ్రీమతి గాంధి ప్రగతిశీల అని, తమకు వారి అని, దారిద్ర్యంలో అలమటిస్తున్న సామాన్యులకి ఏదయినా చేయడం అని అదర్శమని శ్రీ రావు ఇండోర్ ప్రెస్ క్లబ్ లో గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో అభిప్రాయపడ్డారు.

శ్రీమతి గాంధి తెల్లవారేసరికి ప్రగతిశీలంగా నాయకురాలుగానో, సోషలిజం మార్గదర్శిగానో మారిన వ్యక్తికాదని, ఆమె పిల్లల సంవత్సరాలుగా పేదవారం సమీకరణ కృషి చేస్తున్నారని శ్రీ రావు పేర్కొన్నారు.

అయితే శ్రీ నందిపరెడ్డి సమాధానం చెబుతూ, ప్రధాని ప్రసంగాలనే మాదవ ఎవరు చేసినా చెల్లదని చెప్పారు.

గ్రామీణ రంగానికి తీర్మానంలో [illegible] ఆర్థిక వ్యవస్థ జరిగింది. తీర్మానం లోపల చెప్పబడిన భాగం వ్యవసాయం దానం రోజువారీ సౌకర్యాలు, పర్యవసాయ కార్యాలు. వ్యవసాయ పరిశ్రమలు మొదలైనవాటికి కేటాయింపులు జరిగింది. ఈ కాంగ్రెస్ ఎదట మద్దతు మీద ఆధారపడవలసివున్నది ఇవి తెలియజేస్తుంది

భారతదేశంలో మత సామరస్యం

ఉర్దూ భాషకు రక్షణ కల్పించాలని కోరుతూ అహమ్మదాబాద్ మహాసభ తీర్మానం

గాంధినగర్, డిసెంబర్ 22—

దేశంలో మతసామరస్యం గురించిన తీర్మానాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. శ్రీమతి తారకేశ్వరి సిన్హా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఉర్దూ భాష రక్షణకు గతంలో చేసిన అనేక వాగ్దానాలను వట్టి మాటలుగా అమలుపరచాలని కోరారు.

తీర్మానంపై తర్క 20 నిమిషాలు సాగింది.

తీర్మాన ప్రతిపాదకురాలు శ్రీమతి సిన్హా నరిహేరు రియుషాల పేరు ప్రసంగించారు.

ఉర్దూభాషలో ముస్లిం విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించాలని, ఉర్దూ భాషా యువకులకు ఆంగ్లంలోపాటు ఏ మాన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు.

దేశంలో మత సామరస్య సంప్రదాయాలను కొనియాడుతూ ఆమె, హిందూమత హిందూ సంస్కృతుల రక్షణకు ముస్లింలు ఎలా దోహదపడేదీ వివరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ముస్లిం లీగ్ చేతుల కంపనంద్వారా మత తత్వాన్ని ప్రోత్సహిస్తున్నారనికూడా శ్రీమతి సిన్హా ఆరోపించారు.

తీర్మానంపై ప్రధాన వక్తలు (గుంటూరు) మాట్లాడడానికి లేచినప్పుడు, క్షణికసేపు సమూహం ఓటుకోల్పోయి, వెళ్ళ నుంచి లేచి వెళ్ళడం ప్రారంభించారు.

ఆ విధంగా అధికారపక్షతీర్మానంపై ఓటింగ్ తీసుకున్నారు. ఏకగ్రీవంగా ఆమోదించారు.

అహమ్మదాబాద్ మహాసభ పెండాల్ వద్ద రద్దీ

గాంధీనగర్, డిసెంబర్ 22—ప్రతిపక్ష కాంగ్రెస్ మహాసభలోనూ నిక్కడ ప్రారంభంకాబోయే ముందు మహాసభ పెండాల్‌లో గందరగోళం ఏర్పడింది.

మహాసభకు వచ్చిన ప్రేక్షకులు, ఎవరికి కేటాయించిన దగ్గరికి వారు వెళ్ళాలన్న పెనుగాడి పోరాడినట్లు.

పెండాల్ ముఖద్వారం వద్ద పోలీసులు వాంటిక్ ఫ్లాపు, రిడీ అదుపు చేయడం కుదరలేనట్లు పోలీసులను పెట్టారు.

సత్వర చర్యలు అనాడే తీసుకొంటే...

పరిస్థితి వేరు విధంగా ఉండేదని శ్రీ రాదుసుథగ్‌సింగ్ వ్యాఖ్య

గాంధీనగర్, డిసెంబర్ 22— గత అక్టోబరు నెలలో ఎ. ఎ. సి. సి. లో రాష్ట్రపతి ఎన్నికకు అర్హత కలుగుతుంటే విషయం విచారం తలెత్తిన పెద్దలే కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప "సత్వర చర్యలు తీసుకొని వున్నట్లయితే పరిస్థితి సంక్లిష్టంగా వుండేదని కొత్తగా ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాదుసుథగ్‌సింగ్ మొన్న ఇక్కడ అన్నారు.

తరత యువజన కాంగ్రెసు మహాసభలో మాట్లాడుతూ శ్రీ సింగ్ ఈ మాటలు చెప్పారు.

ఆనాడు శ్రీ నిజలింగప్ప, మురార్జీ దేశాయ్ పదస్థాన్ని కొనసాగించాలనుకున్నారు. అందుచేతనే దాని అధ్యక్షుడు వ్యవహరించారని శ్రీ సింగ్ చెప్పారు.

తరువాత పదవి మార్చాడని శ్రీ దేశాయ్ ఈ మాటలను ప్రస్తావించి, 'శ్రీ రాదుసుథగ్ సింగ్ కూడా అలాటి సమావేశంలో వున్నారు" అని అన్నారు.

పోవడంతో ఈ పనికి నిర్ణయించి.

ఇలా దూషణలు వారికి అనడానికి అక్కడలోపిన ఉంచిన పోలీసులు పెండాల్‌కి వచ్చారు.

సమావేశ ప్రారంభానికి ముందే తంగోపతంగాలుగా వస్త్రి చేరి ఇన్ని పెట్టి నెట్టాడు పోలీసులు.

పెండాల్ ముఖద్వారం వద్ద పేలాలం వాంటిక్ ఫ్లాపు, రిడీ అదుపు చేయడం కుదరలేనట్లు పోలీసులను పెట్టారు.

పోలీసుల దౌర్జన్యం

ఎం. రావ్ మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని ఎగతాళిచేయడానికి ప్రధాని మంత్రి చేస్తున్న ప్రయత్నాలు ఇప్పుడు కాలాలవన్నాడు (సర్దార్ ఎజేల్ మాట్లాడుతూ శ్రీ వి. గుప్తా కూడా శ్రీమతి గాంధి ఒలిపిన గట్టిగా ప్రతిపాదిస్తున్నారని శ్రీ రావ్ అన్నారు.

ప్రతిపక్షం కాంగ్రెసు మహాసభకు ప్రతినిధులు

2707 మంది హాజరైనట్టు ప్రకటన

గాంధినగర్, డిసెంబరు 22— ప్రతిపక్షం కాంగ్రెసు మహాసభకు 4350 మంది ప్రతినిధులలో 2707 మంది హాజరయినట్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా నిన్న వివరించారు.

అవిశ్వాస కాంగ్రెస్ మహాసభకు హాజరుకాలేక పోయినవి 218మంది ప్రతినిధులు టెలిగ్రామ్ ద్వారా తెలిపారు. ప్రధాని అనుయాయులు వ్యక్తంగా వచ్చి ఎదురించవచ్చునని ఆ మధ్య వదంతులు వెలువడ్డాయి.

బెంగుళూరు మహాసభ నాటికి వున్న ప్రతినిధుల బలికాలు కొన్ని మార్పులు వచ్చినట్లు ప్రతిపక్షం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జాదేవ్ అని వివరించారు. హర్యానా, మధ్యప్రదేశ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా 2,107 మంది ప్రతినిధులు మాదావు 81 మందిని మినహాయించవలసివుంటుందని అయన అన్నారు.

అవిశ్వాస వర్గానికి ఆంధ్రప్రదేశ్ నుంచి 2000 వరకు ప్రతినిధులు హాజరయివుండవచ్చునని అంచనా అన్నారు.

ఎ. ఐ. సి. సి. ఎన్నికల మొత్తం 705 మందిగాను 441 మంది (నామినేషన్లతో సహా) హాజరయినట్లు అధికారికంగా తెలిపారు.

"సిండికేట్ చా"

గాంధినగర్, డిసెంబరు 22— "సిండికేట్ చా" అని ఒకటి దుకాణం నిన్న అమ్మకం ప్రారంభించింది.

"సిండికేట్‌కు స్వాగతం. ప్రాన్సీ కాక్స్ చా" అని రెడీమేడ్ దుస్తులు అమ్మే దుకాణం తన పత్రికలను ప్రచారం చేస్తున్నది.

"వారి ఇచ్చి కుటుంబాలను అదిపించిందిలో" అని ఒక సీనియర్ పర్సింగ్ కమిటీ సభ్యుడు దీనిపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

"కాగితంపై కంట్రోల్ పెట్టాలనుకోవడంలేదు"

—లోకసభలో మంత్రి శ్రీ సేథీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

కాగితంపైన, కాగితంతో తయారయే వస్తువులపైన తిరిగి కంట్రోళ్ళు విధించాలని ప్రభుత్వం భావించడం లేదని పరిశ్రమాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ ధనూ ప్రకాశ్ సింగ్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ప్రభుత్వం సిమెంట్ విషయంలో మాత్రమే కాగితంకొరత ఎక్కడి రావలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో వుంచి కాగితంపై తిరిగి కంట్రోళ్ళు విధించవలసి వచ్చిందా? అని శ్రీ కృష్ణ కాంత్ ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ సింగ్ పై విధంగా చెప్పారు.

(6 వ కాలం తరువాయి)

ప్రమాదాలను ధైర్యంగా ఎదుర్కొనగలమని ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి అంతకుముందు మోడీ నగర్‌లో కార్మికుల సభలోనూ, ఉత్తర్ప్రదేశ్ వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పక్కుల సమావేశంలోనూ ప్రసంగించారు.

ఢిల్లీనుంచి మీరట్ వచ్చే మార్గంలో సభావేదిక, ఆమె విమానాలకు సంబంధించి వాటిని తెలియజేస్తూ వందలాది స్వాగత అర్చనలు ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి ప్రసంగించిన అన్ని చోటులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నల్ల జెండాల ప్రదర్శన

మీరట్ పట్టణం వీధులగుండా శ్రీమతి గాంధి కారు నిన్న వెళుతున్నప్పుడు కొంతమంది విద్యార్థులు నల్లజెండాలను ప్రదర్శించారు.

"ఇందిరా గాంధి వెనక్కు వెళ్ళు" అని వినాదాలు కూడా చేశారు.

ఈ విద్యార్థులు జనసంఘం యువజన, విద్యార్థి విభాగానికి చెందిన విద్యార్థులని తెలుస్తున్నది.

"పటేల్ హామీలను గౌరవించాలి"

ప్రివీపర్సుల విషయమై శ్రీ బాబూభాయిదినాయ్ సూచన

కాంగ్రెసునగర్, డిసెంబర్ 22— ప్రివీపర్సుల విషయమై మాజీ సంస్థానాధీశులకు సర్దార్ పటేల్ ఇచ్చిన హామీలను గౌరవించడం ప్రభుత్వం కర్తవ్యమని ప్రతిపక్ష కాంగ్రెసు నిన్న స్పష్టంచేసింది.

విషయ నిర్ణయ సంఘం సమావేశంలో ఆర్థిక విధానంపై చర్చ సందర్భంలో శ్రీ దాదూభాయి దినాయ్ ఎత్తికల వారితో మాట్లాడుతూ ప్రివీపర్సులను, మాజీ సంస్థానాధీశులకు ఇచ్చిన హామీలను రద్దు చేయాలన్న భావంతో కాను ఏకీభవించకూడదని చెప్పారు.

మాజీ సంస్థానాధీశులకు ప్రివీపర్సులు ఇవ్వగలమని సర్దార్ పటేల్ వారికి వాగ్దానం చేశారని, సర్దార్ పటేల్ ఇచ్చిన హామీపై ఆధారపడి ఈ మహాసభ అయిన మాటను గౌరవించేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాజీ సంస్థానాధీశులతో సంప్రతింపులు జరపడం ద్వారా ప్రివీపర్సులను తగ్గించాలని ఆయన సూచించారు.

సిమెంటు ధర పెంపుదల ప్రతిపాదన

కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 22— వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి సిమెంటు ధరను పెంచే ప్రతిపాదన గురించి ఇప్పటికే ఒకటి, రెండు రోజులలో సంప్రతింపులు జరపగలనని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పద్మధేర్ అని అహమ్మద్ అన్నారు.

పార్లమెంటు సంప్రతింపుల సంఘ సమావేశంలో అయన మాట్లాడుతూ సిమెంటు ధరలను పెంచడం గురించి తాను వ్యక్తిగతంగా వార్తను చూశాను, అంతేగాని అధికార రీత్యా తనకు సమాచారం రాలేదని అన్నారు.

"కాంగ్రెస్ విధానాలపట్ల విశ్వాసం లేనివారు పార్టీనుంచి వెళ్ళిపోయారు"

—మీరట్‌లో శ్రీమతి గాంధి వివరణ

మీరట్, డిసెంబర్ 22—

పార్టీలో చీలికకు తాను బాధ్యురాలనని చెప్పడం "అబద్ధమని", పార్టీలో చీలికలేదని, కాంగ్రెసు సిద్ధాంతాలపట్ల, విధానాలపట్ల విశ్వాసంలేని ఒక వర్గంమాత్రం కాంగ్రెసు నుంచి బయటకు వెళ్ళిపోయిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె ఈ విషయం చెప్పారు.

కాంగ్రెస్ విధానాలను, కార్యక్రమాలను వ్యతిరేకించడానికి వారు ఎంత ఆతురతగా వున్నారంటే, పార్లమెంటు సమావేశం ప్రారంభమైనవారు సమయ పూనాలు రేటాయించేవరకు ఆగకుండా, సరిగ్గా స్వతంత్ర, జనసంఘం సభ్యుల స్థానాలలో వారు కూర్చున్నారని ఆమె చెప్పారు.

ఇది కాంగ్రెస్ విధానాల పట్ల వారిలోని వ్యతిరేకతను తెలియజేస్తుందని, జన సంఘం, స్వతంత్ర పార్టీలు రెండు కూడా సోషలిజంలో నమ్మకంలేని పార్టీలని, సమాజంలో పాంపిక, ఆర్థిక, అసమానతలు కొనసాగడమన్న విశ్వాసంగలవని ప్రధాని అన్నారు.

పదివరకు జనసంఘం మతసంస్థేనని, మత ప్రాతిపదికపైనని అని పనిచేస్తున్నదని, "హిందూయిజం" పేరుతో దేశంలో వారు మనగలుగుతున్నారని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రజలు బహిరంగా విలువడి, ఈ వ్యతిరేకతను దీటుతో ఎదుర్కొంటే, ప్రజా స్వామిక సోషలిజం లక్ష్యాన్ని సాధించగలుగుతారని ఆమె చెప్పారు.

దేశంలో స్వయంసమృద్ధి సాధించడానికి పారిశ్రామికీకరణం, అన్ని రంగాలలోను ఉత్పత్తి పెంపుదల అవసరమని, వీటితోపాటు ఆర్థిక అసమానతలను తగ్గించవలసి వుందని, రక్షణకు, వేసవికి సమస్యను గండికి పూడ్చవలసివుందని ప్రధాని చెప్పారు.

సోషలిజం మార్గాన పయనించాలంటే పరతత్వానికి, పేదరికానికి, ఇతర ఆర్థిక, సాంఘిక దోషాలను వ్యతిరేకించగా పోరాడవలసి వుందని, ఒక్క రాత్రిలో సోషలిజం సాధించలేమని, అందుకు గట్టిగా కృషి చేయాలని కాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్యంలో గట్టిగా కృషి చేయవలసి వుందని ప్రధాని చెప్పారు.

మనకు వున్న ఎరిమిత వనరులతోనే వీటిని సాధించవలసివుందని, ఆర్థిక, సాంఘిక, పారిశ్రామిక, ఇతర సమస్యలను ఒకేసారి ఎదుర్కొనవలసివుందని శ్రీమతి గాంధి చెప్పారు.

మహాత్మాగాంధి గొప్ప లక్ష్యాలనిస్తే, ప్రజాక్షేమంకోసం ఎంతటి త్యాగం చేయవలసివస్తే, అందుకు సిద్ధపడిపోవాలని ఆయన చెప్పారని, ఇప్పుడు నష్ట ఎరిమిత్రం, సమాసంగాని కాకుండా, ఎక్కువగానే ఇవ్వవలసి అని ఆమె చెప్పారు.

ఆధునిక ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యం బలమైన దేశంగా వుంటాయంటే పారిశ్రామికీకరణ తప్పనిసరి అని ప్రధాని చెప్పారు.

సరిహద్దు రక్షణ

సరిహద్దు దాడులను ఎదుర్కొనగల శక్తి భారత దేశానికి ఉందని, విదేశీ ప్రమాదాలను గురించి కాకుండా, దేశంలోని సమస్యలను గురించిమాత్రమే ఆలోచిస్తూ ఉండాలనుకుంటున్నారని శ్రీమతి గాంధి చెప్పారు.

బలంగా వలబడితే ఈ సమస్యలను

(మిగతా 2 వ కాలంలో)

గ్రామ్: 'VIJCOCEN' ఫోను నెం. 5713

ది విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్

నెం. G. 2291 — విజయవాడ-2 — పో.బా.నెం. 307

పెండరు నోటీసు

విజయవాడలో మూసివేయబడిన తమ దుకాణాన్ని తిరిగి తెరవడము మరియు తత్సంబంధమైన పనులు చేయుటకు రిజిస్టరు 'ఎ' రాష్ట్ర కంట్రాక్టర్ల నుండి టెండరులు 17-1-1970 తేదీ వాయిదా సమయం 4 గంటల వరకు దిగువ సంతకము దారునికి తీసుకోబడి, అదే రోజు సాయంత్రం 6 గం. 4-30 లకు అన్నటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు. 5,000/-లు బ్యాంకు డ్రాఫ్టు రూపేణా దిగువ సంతకముదారునికి పేరు తీసుకొని దాఖలుచేయాలి.

టెండరు షెడ్యూళ్ళు, దానికి సంబంధించిన రాయింగులకు రు. 30/-లు చెల్లించిన మీద దిగువ సంతకముదారుని ఆఫీసు నుండి 9-1-1970 నుండి 16-1-1970 వరకు, ఆఫీసు ఎక్కడ పనులు గంటలలో పొందవచ్చును.

టెండరు ఫారములను దరఖాస్తులు 7-1-1970 తేదీ లోపు దిగువ సంతకముదారునికి పంపాలి.

(సం) కె. వి. కృష్ణమూర్తి,
మేనేజింగ్ డైరెక్టరు,
వి. సి. సి. స్టోర్సు లిమిటెడ్.

విజయవాడ
23-12-69

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

1-2-1970 నుండి రెండు సంవత్సరముల కాలమునకు తర్కూడు టౌన్ రైల్వే సేవకువద్ద సైకిళ్ళ సాండ్ నిలుపుకొనుటకు నీలువేసిన టెండర్లు కొంటారు చుట్టు, టెండరు కాగితములను సెట్ ఒకటికి రు. 2/- లు (తిరిగి యివ్వబడనివి) నగదుగాని లేదా మనీఆర్డరు ద్వారాగాని చెల్లించి దిగువ సంతకముదారు ఆఫీసులో పొందవచ్చును. టెండరుఫారములు పోస్టుద్వారా తెప్పించుకోవలసినవారు సెట్ ఒకటికి రు. 1-25 అదనముగా చెల్లించవలయును.

టెండరు ఫారములు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జిమెంట్ డ్యూ ద్వారా పంపాలి. లేదా దిగువ సంతకముదారుని ఆఫీసులో వున్న టెండరు బాక్సులోగాని వేయాలి. దిగువ సంతకముదారుని పేరు "కమ్యూనల్ టౌన్ రైల్వే సైకిళ్ స్టాండ్ కొరకు టెండరు" అని కవరుపైన వ్రాయాలి. టెండరు ఫారములు 8-1-1970 తేదీ గం. 15-00 లవరకే లేదా అలస్యమైన చేరునట్లు పంపాలి. టెండర్లు అదే రోజు గం. 16-00 లకు తెరవబడును.

డివిజనల్ సూపరింటెండెంట్
(కమ్యూనల్): సికింద్రాబాద్

PUB 329/69

కాంగ్రెసు ప్రధానిగా కొనసాగే అర్హత ఇందిరాగాంధీకి లేదు

మధ్యంతరం ఎన్నికలలో "తమను ఓడించి" పదవిని నిలుపుకోవలసిందిగా మురార్జీ సవాల్

కాంగ్రెస్ నగర్, డిసెంబర్ 21—

శ్రీమతి ఇందిరాగాంధి "కాంగ్రెసు ప్రధాని"గా కొనసాగరాదని మాజీ ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి నేడిక్కడ ప్రారంభమైన ప్రతిపక్ష కాంగ్రెసు మహాసభలో పేర్కొంటూ, మధ్యంతరం ఎన్నికలలో "తమను ఓడించి" ప్రధాని పదవిని నిలుపుకోవలసిందిగా సవాలు చేశారు.

శ్రీ మురార్జీ గుజరాతీలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధిని పోటీ కాంగ్రెసు నెలకొల్పుకోవలసియుండి, పార్లమెంటులో మెజారిటీ సంపాదించి, దేశాన్ని పరిపాలించ మనండి. ప్రజల తీర్పును మేము అమోదిస్తాము" అని అన్నారు.

సోషలిస్టు విధానాలు అమలు జరపడానికి వృద్ధ కాంగ్రెసు వాదులు అవరోధాలు కల్పించారన్ని ప్రధాని చేస్తున్న ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ స్వాతంత్ర్యానంతరం దేశాన్ని పరిపాలించింది జవహర్‌లాల్ నెహ్రూయేనని, అందువల్ల అమె అటి ప్రకటించడం తగదని శ్రీ మురార్జీ అన్నారు.

ఏదో కొద్దికాలం శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మినహాయిస్తే స్వాతంత్ర్యానంతరం ఇప్పటివరకు ప్రధాని పదవిని తండ్రి, తనయ నిర్వహించారని అయన అన్నారు.

పార్టి నాయకులు కాంగ్రెసుకోసం, దేశంకోసం తమ ప్రాణాలను అంకితం చేయగలమని ప్రతిజ్ఞ చేశారు కాని శ్రీమతి ఇందిరా గాంధి కోసం ప్రాణాలనుధారవోయ గలమని ప్రతిజ్ఞచేయలేదని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి మధ్యంతరం ఎన్నికలు జరపవచ్చునని, మోసాలు వినాదాలతో ప్రజలను మోసం చేయడానికి యత్నించవచ్చునని అయన అన్నారు.

అయితే ప్రజాస్వామ్యం, పోషణం పరిరక్షణకు అమను ఎదిరించి నంతకు తొలగించడానికి ఆ ఎన్నికలను ఓటర్లు అవకాశంగా తీసుకోవాలని శ్రీ దేశాయ్ ఉదాటించారు.

శ్రీమతి కృపలానీ ప్రసంగం

తీర్మానాన్ని శ్రీమతి సుచేతా కృపలానీ బలపరుస్తూ దేశాన్ని కమ్యూనిజం [illegible] తీసుకొని వెళ్ళడానికి ప్రధాని యత్నిస్తున్నారని ఆరోపించారు. శ్రీమతి గాంధి దేశాన్ని సోవియెట్ యూనియన్ "ఉపగ్రహం"గా మార్చివేశారని ఆమె చెప్పారు.

కమ్యూనిస్టుల మద్దతును సంపాదించే నిమిత్తం జిల్లా సాయి కమ్యూనిస్టు కార్యకర్తలను ముగుసని అధికార కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి తీసుకొన్నారనీ ఆమె అన్నారు.

పశ్చిమ బెంగాలులో శాంతి భద్రతల పరిస్థితి ఎంతగా క్షీణించినా కేంద్ర ప్రభుత్వం ఎట్టించుకోవడం లేదని దీనికి కారణం కేంద్రంలో మెజారిటీ ప్రభుత్వానికి కమ్యూనిస్టుల మద్దతును కోల్పోవలసి వస్తుందేమోనన్న భయమే నని ఆమె పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి ప్రజాస్వామ్య విధ్వంసపు పరిపాలనను ఇంకా ఎంత కాలం సహించవలసిందని ఆమె ప్రశ్నించారు.

శ్రీ కామరాజ్ ప్రసంగం

కాంగ్రెసు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తీర్మానంపై ప్రసంగిస్తూ ఈ మహాసభకు అయిదు లక్షల మంది ప్రజలు హాజరు కావడంలో రాష్ట్రపతి ఎదనికి అత్యర్థ విషయమని పేర్కొన్నారు. ఎదయ మద్దతులేదన్న ప్రధాని విమర్శను అసలు లెక్కచేయకుండా పోయినదని అన్నారు.

ప్రజలు కాంగ్రెసు నాయకులు నిర్జీవులు వున్నారు కాని, ప్రధానికి కాదని ఈ మహాసభలో స్పష్టమయినదని అయన అన్నారు.

శ్రీ కామరాజ్ ఇంకా ఇలా అన్నారు: "కాను పేదలకోసం చాలా చేయాలని సంకల్పించినట్లు, దాన్ని కాంగ్రెసు పార్టీలో కొంత మంది వ్యతిరేకించినట్లు ప్రధాని చెబుతున్నారు. కాంగ్రెసు పార్టీ మూడేళ్ళ క్రితం దేశ స్వాతంత్ర్య కార్యక్రమాన్ని అమోదించింది. దానిని జరుపకపోవడానికి ఎవ్వరిని నిందించాలి? దానిని అమలు జరపవలసిన బాధ్యత ఎవరిదో కాదా? గత మూడు సంవత్సరాలుగా ప్రధాని పదవిలో శ్రీమతి గాంధి గాక ఎవరు వున్నారు?"

స్వాతంత్ర్యంకోసం కాంగ్రెసు పోరాడానికి కారణం పేదల, నిమ్నజనుల మెరుగైన పరిస్థితులను మెరుగు పరచడానే తనని శ్రీ కామరాజ్ స్పష్టంచేశారు.

